




# మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం । 20 । సెప్టెంబర్। 2026 పేజీలు: 11


# అమీన్‌పూర్ రోడ్డు విస్తరణను అడ్డుకోవద్దు

- ఇరిగేషన్ అధికారులపై ఎంపీ 'ఎంఆర్ఆర్' ఫైర్
- వారంలో అనుమతులు ఇవ్వకపోతే ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- 50 వేల మంది ప్రయాణించే రహదారికి అనుమతులు ఆపడం సరికాదు
- అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టిస్తే ఊరుకునేది లేదు
- ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పేరుతో రోడ్డు పనులు ఆపొద్దు
- పెండింగ్ రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీ సమస్యలను త్వరగా పరిష్కరించాలి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- ఇరిగేషన్ అధికారులపై ఎంపీ మాధవనేని గరం గరం

2



పటాన్చెరు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): అమీన్ పూర్ రోడ్డు విస్తరణ పనులను ఇరిగేషన్ అధికారులు అడ్డుపడవద్దని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పేరుతో రోడ్డు పనులు ఆపొద్దనీ, బంధం కొమ్ము చెరువు వద్ద రోడ్డు విస్తరణకు వారం రోజులు లోపు అనుమతులు ఇవ్వాలని, లేని పక్షంలో ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు

## రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



- మిల్లుల్లో ఉన్న ధాన్యాన్ని తీసుకోవాలి.
- కొత్త ధాన్యం రాకముందే నిల్వ సమస్యకు పరిష్కారం చూపాలి.
- మిల్లులు మూతపడితే కార్మికుల ఉపాధికి తీవ్ర ఇబ్బందులు

4

## కేసీఆర్ ఫాం హౌస్ భూముల ఎపిసోడ్.. ఎర్రవల్లి రైతులకు నోటీసులు



2

## పరమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జీఎంఆర్ పుట్టిన రోజు వేడుకలు

- అభిమాన నేత 'గూడెం' బర్త్ డే సందర్భంగా సేవా కార్యక్రమాలు
- కేక్ కటింగ్..ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు



# అమీన్‌పూర్ రోడ్డు విస్తరణను అడ్డుకోవద్దు

**- ఇరిగేషన్ అధికారులపై ఎంపీ 'ఎంఆర్ఆర్' ఫైర్**
**- వారంలో అనుమతులు ఇవ్వకపోతే ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**
**- 50 వేల మంది ప్రయాణించే రహదారికి అనుమతులు ఆపడం సరికాదు**
**- అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టిస్తే ఊరుకునేది లేదు**
**- ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పేరుతో రోడ్డు పనులు ఆపొద్దు**
**- పెండింగ్ రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీ సమస్యలను త్వరగా పరిష్కరించాలి**
**- మెదక్ ఎంపీ రఘునందన్ రావు**
**- ఇరిగేషన్ అధికారులపై ఎంపీ మాధవనేని గరం గరం**





పటాన్చెరు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): అమీన్ పూర్ రోడ్డు విస్తరణ పనులను ఇరిగేషన్ అధికారులు అడ్డుపడవద్దని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు.

ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పేరుతో రోడ్డు పనులు ఆపొద్దనీ, బంధం కొమ్ము చెరువు వద్ద రోడ్డు విస్తరణకు వారం రోజులు లోపు అనుమతులు ఇవ్వాలని, లేని పక్షంలో ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు వెడల్పును పూర్తి చేస్తామని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. బీహెచ్ఈఎల్ జంక్షన్ నుంచి బంధంకొమ్ము మీదుగా అమీన్పూర్ వరకు చేపట్టాల్సిన రోడ్డు పనులతో పాటు వినాయక్నగర్, జ్యోతినగర్ కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను సిఎంసి కమిషనర్ సృజన, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, హెచ్ఎండిఏ, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్రావు మాట్లాడుతూ.. బీహెచ్ఈఎల్ జంక్షన్ నుంచి అమీన్ పూర్ వరకు 150 అడుగుల వెడల్పుతో జరుగుతున్న పనులకు ఇరిగేషన్ అధికారులు అనుమతి ఇవ్వక అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. బంధం కొమ్ము చెరువు వద్ద ఇరిగేషన్ అధికారుల నుంచి అనుమతులు రాకపోవడంతో రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఎఫ్టిఎల్, బఫర్ జోన్ల పేరుతో అవసరమైన చోట రోడ్డు విస్తరణకు అనుమతులు ఇవ్వకపోవడం సరికాదని ఎంపీ అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ప్రధాన రహదారి విస్తరణ విషయంలో అధికారులు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రహదారిపై ప్రతిరోజూ సుమారు 50 వేల మంది ప్రయాణిస్తున్నారని, చెరువుల్లో బిల్డింగులు కట్టుకుంటే ఆపలేని ఇరిగేషన్ అధికారులు ప్రజలకు ఉపయోగపడే రోడ్డు విస్తరణను అడ్డుపడడం దేనికని అగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాల దృష్ట్యా ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు విస్తరణ జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలోకి వచ్చి పరిశీలించి పరిష్కరించాలి అని ఎంపీ అన్నారు. సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో సమన్వయం చేసిన సిఎంసి కమిషనర్ సృజనను ఆయన అభినందించారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు సహకరించని అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులను ఎంపీ కోరారు.



## కేసీఆర్ ఫాం హౌస్ భూముల ఎపిసోడ్..
# ఎర్రవల్లి రైతులకు నోటీసులు

గజ్వేల్ సెప్టెంబర్ 19 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో కేసీఆర్ ఫాం హౌస్ భూముల ఎపిసోడ్ఝులో కీలక పరిణామం జరిగింది. ఎర్రవల్లిలో సర్వే నెంబర్ 325కు సంబంధించి రైతులకు అధికారులు నోటీసులు ఇచ్చారు

మర్కుక్ మండలం ఎర్రవల్లి వద్ద మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌజ్ సమీపంలోని భూములను రెవెన్యూ అధికారులు రెండ్రోజులుగా పరిశీలించాక రైతులకు శనివారం నోటీసులు ఇవ్వడం గమనార్హం. ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్ గ్రామాల పరిధిలోని భూముల సర్వే కోసం ఐదు టీమ్స్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.



ఏడీ సుదర్శన్ నేతృత్వంలో నలుగురు డిప్యూటీ ఇన్ స్పెక్టర్లతో పాటు మర్కుక్ మండల రెవెన్యూ సిబ్బందిని ఐదు టీమ్‌జూలుగా విభజించి రెండు గ్రామాల పరిధిలో భూముల సర్వే చేపట్టారు. ఎర్రవల్లి గ్రామ పరిధిలోని 325 సర్వే నంబర్ లోని 388.5 ఎకరాల భూమికి సంబంధించిన బౌండరీలను నిర్ధారించే ప్రక్రియను ప్రారంభించారు. ఈ సర్వే నంబర్ పరిధిలోని కెనాల్‌జూతో పాటు చెరువుల హద్దులను నిర్ధారించనున్నారు.

మొదటి రోజు ఎర్రవల్లి గ్రామ పరిధిలోని 325 సర్వే నంబర్ఝులో భూములను పరిశీలించగా, అక్కడి రైతులు కొందరు అధికారులను అడ్డుకున్నారు. దీంతో రెండో రోజు ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతోపాటు పెట్రోలింగ్ నిర్వహించారు. ఇదే సమయంలో మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో శాటిలైట్ మ్యాప్ఝులు, భూ రికార్డులను పరిశీలించారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ పరిధిలో ప్రభుత్వ భూములు, అసైన్డ్ ల్యాండ్స్ ఏమైనా ఉన్నాయా..? అని పరిశీలించారు.

# పరమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జీఎంఆర్ పుట్టిన రోజు వేడుకలు

**- అభిమాన నేత 'గూడెం' బర్త్ డే సందర్భంగా సేవా కార్యక్రమాలు**
**- కేక్ కటింగ్..ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు**



రామచంద్రపురం సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : బీఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్ తన రాజకీయ గురువు, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై తనకున్న ప్రేమ అభిమానాన్ని చాటుకున్నారు. శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పరమేష్ యాదవ్ ఘనంగా నిర్వహించారు. రామచంద్రపురం 268 డివిజన్ లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా పరమేశ్ యాదవ్ సేవా కార్యక్రమాలు చేపట్టారు. రామచంద్రపురంలోని ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కటింగ్ చేసి అభిమాన నేత ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బర్త్ డే సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్యతో కలిసి మధుసూదన్ రెడ్డి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం రోగులకు బ్రెడ్లు, పండ్లను అందజేశారు. మొత్తానికి తన రాజకీయ గురువు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి పరమేష్ యాదవ్ ఆప్యాయతను చాటుకున్నారు. తమ అభిమాన నేత బర్త్ డే సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంతోషంలో మునిగితేలారు.




## అభివృద్ధి ప్రదాత మా నేత గూడెం మహిపాల్ రెడ్డి..

**- పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపారు**
**- బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్**



మా నేత, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభివృద్ధి ప్రదాత అని బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్ అన్నారు. ఆయన నిరంతర శ్రామికుడు.. ప్రజలు మెచ్చే పాలకుడని చెప్పారు. నియోజకవర్గంలో వేల కోట్ల అభివృద్ధి పనులు చేసి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని కొనియాడారు. ఎల్లప్పుడూ ప్రజల కోసం పరితపించే జీఎంఆర్ తమకు నాయకుడిగా, ప్రజలకు పాలకుడిగా ఉండడం తమ అదృష్టమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని పరమేష్ యాదవ్ కోరారు.

# వెదురు, ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అదనపు ఆదాయం

**ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వరరావు**



సంగారెడ్డి, సెప్టెంబర్ 19 మనం న్యూస్ ప్రతినిధి : రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి, తక్కువ నీటి వినియోగంతో మెరుగైన దిగుబడులు, అదనపు ఆదాయం పొందేలా పంటల మార్పిడిని ప్రోత్సహించాలని జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు సూచించారు.

కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామంలో రైతు రామకృష్ణ ప్రసాద్ పొలంలో వెదురు సాగుపై అవగాహన సదస్సుతో పాటు ఆయిల్పామ్ సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారులు రైతులకు వెదురు, ఆయిల్పామ్ సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రాయితీలు, పంటల ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు.

**వెదురు సాగుకు ప్రభుత్వ రాయితీలు**

జాతీయ వెదురు మిషన్లో భాగంగా ఈ ఏడాది పొలం గట్లపై వెదురు మొక్కలను సాగు చేసుకునే రైతులకు ఒక్కో మొక్కకు రూ.90 చొప్పున సబ్సిడీ అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా బ్లాక్ ప్లాంటేషన్లో భాగంగా ఎకరానికి రూ.14,400 చొప్పున సబ్సిడీను ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్నట్లు వివరించారు.

రైతులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును చేపట్టాలని జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వరరావు సూచించారు.

**ఆయిల్పామ్ సాగుకు 90 శాతం రాయితీ**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆయిల్పామ్ విస్తీర్ణ కార్యక్రమంలో భాగంగా రైతులకు 90 శాతం రాయితీతో ఆయిల్పామ్ మొక్కలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటల సాగు, పంట నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఎకరానికి రూ.4,200 చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని వివరించారు.

రైతు రామకృష్ణ ప్రసాద్ పొలంలో ఆయిల్పామ్ తోటలో కోకోవాను అంతర పంటగా సాగు చేస్తున్న విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. ఆయిల్పామ్ తోటల్లో కోకోవాను అంతర పంటగా సాగు చేయడం ద్వారా భూమిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.ఆయిల్పామ్ సాగుకు నీటి వసతి అత్యంత అవసరమని, ప్రతి మొక్కకు అవసరమైన మేరకు నీరు అందించేలా డ్రిప్ పరికరాలను కూడా రాయితీపై అందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

జిల్లాలో ప్రస్తుతం సుమారు 4,994 ఎకరాల్లో ఆయిల్పామ్ సాగు జరుగుతోందని జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం ఆయిల్పామ్ గెలల ధర టన్నుకు సుమారు రూ.24 వేల వరకు ఉందని పేర్కొంటూ, రైతులు ఆయిల్పామ్ సాగుపై మరింత ఆసక్తి చూపాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కే. సునీత రోజ్, కేవీకే శాస్త్రవేత్త శైలజ, హెచ్ఓ సతీష్, గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రగతి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ




**పాటలు డాన్సులతో ఆనందాన్ని వెలుబుచ్చిన విద్యార్థులు**

గజ్వేల్ సెప్టెంబర్ 19 మనం న్యూస్: గజ్వేల్ పట్టణంలోని ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థుల కోసం ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థినీ, విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. నూతన విద్యార్థులు సీనియర్ విద్యార్థులతో పరిచయం పెంచుకుని ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఫ్రెషర్స్ పార్టీని పురస్కరించుకుని విద్యార్థుల కోసం పలు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు పాటలు, నృత్యాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ వినోద కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్నేహభావాన్ని పెంపొందించడంతో

పాటు కొత్త వాతావరణంలో ఆత్మవిశ్వాసంతో మెలిగేందుకు దోహదపడింది.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అంబదాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, మంచి నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. కళాశాల విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు. చదువుతో పాటు తమలోని సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ మట్టయ్య చౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు కళాశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన విద్యార్థులు అధ్యాపకుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.గెస్ట్ గా కార్యక్రమానికి విచ్చేసిన వరలక్ష్మి ప్రసంగిస్తూ... విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలని, తల్లిదండ్రులకు, చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు భాస్కర్ రెడ్డి, బిక్షపతి, అనిల్, కృష్ణ, మహిపాల్, సాయినాథ్, భానుచందర్, సంతోషి, ఆస్మా, కల్పన, భవాని, దివాకర్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా విద్యార్థుల ఉత్సాహం, సందడితో కళాశాల ప్రాంగణం కళకళలాడింది.

## పడకేసిన పారిశుద్ధం పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

**కొండాపూర్ మండల కేంద్రంలో పారిశుభ్రత ఎంత గోరంగా ఉంటే మారుమూల పల్లెల్లో ఏ విధంగా ఉందో దీన్ని బట్టి అర్థం అవుతుంది**

**అధికారులారా మేలుకోండి ప్రజల ప్రాణాలు కాపాడండి**

మనం న్యూస్ కొండాపూర్ సెప్టెంబర్ 19. 20 26: పిచ్చిమొక్కల తాండవం.. రోడ్లపైకి మురుగునీరు ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ప్రమాదకరంగా పెరిగిన మొక్కలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు కొండాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పరిస్థితులు చూస్తే ఇది ప్రజలు నివసించే గ్రామమా.. లేక అడవినా? అనే అనుమానం కలుగుతోందని ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగి అడవిని తలపిస్తున్నాయని, కనీస పారిశుద్ధ్య చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

తేలికపాటి వర్షానికే మురుగునీరు రోడ్లపైకి వచ్చి నిలిచిపోతుండటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిలిచిన నీటితో దోమలు వృద్ధి చెంది ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామంలోని గ్రంథాలయం చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోయినా పట్టించుకునే నాథుడే లేరని విమర్శించారు. అంతేకాకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కూడా పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగి ఉండటం ప్రమాదకరమని, ఏదైనా విద్యుత్ ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారా? అని ప్రశ్నిస్తూ.. వెంటనే పిచ్చిమొక్కలను తొలగించి, డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, ట్రాన్స్ఫార్మర్ల పరిసరాలను శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా వ్యాకాస జిల్లా కార్యదర్శి నర్సింలు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య, వ్యాకాస కొండాపూర్ మండల కార్యదర్శి నరసింహులు, అవాజ్ మండల నాయకుడు ఆసిఫ్ అలీ కొండాపూర్ గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిశీలించారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన సెంటెన్స్ విద్యార్థులు

**పి ఈ టి మధు**



సంగారెడ్డి సెప్టెంబర్ 19 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని సెంటెన్స్ విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్లో నిర్వహించిన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో సెంటెన్స్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి వివిధ క్రీడా విభాగాలు జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక కావడం గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసలు గుర్తించారు జిల్లా స్థాయి పోటీల్లో కూడా ఇదే స్ఫూర్తి రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు ఆయన సూచించారు విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యం క్రీడా ఉపాధ్యాయులు మధు, ను ప్రత్యేకంగా అభినందించారు తల్లిదండ్రులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు



## బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

వర్గల్ సెప్టెంబర్ 19(మనం న్యూస్):వర్గల్ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పడిగే రాజుకి పితృ వియోగం జరిగింది. తండ్రి పడిగే బాల్ నర్సయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ చౌదర్పల్లికి గ్రామానికి చేరుకుని రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించ్చారు.ఈ సందర్భంగా వారి వెంట రమేష్ గౌడ్, అహ్మద్, నిజమోద్దిన్,తాళ్ళ స్వామీ గౌడ్,వర్గల్ మండల్ ఆఖిగ అధ్యక్షులు..తాళ్ళ నర్సింలు,గిరి,రమేష్. తదితరులు ఉన్నారు.

## లింగమయ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణనాధుని పూజ, అన్న ప్రసాద వితరణ

**పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్**





సంగారెడ్డి సెప్టెంబర్ 19 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణం లోని కింది బజార్ లింగమయ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద 6వ రోజు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాద్, శ్రీకాంత్, విశాల్,ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొండాపురం జగన్, నాయి కోటి రమేష్, అశ్విన్, తదితర నాయకులు పాల్గొని గణనాధుని ఆశీస్సులు తీసుకున్నారు గణేశుని ఆశీస్సులతో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.యువజన సంఘం సభ్యులు కాలనీ పెద్దలు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**మిల్లులో ఉన్న ధాన్యాన్ని తీసుకోవాలి.**

**కొత్త ధాన్యం రాకముందే నిల్వ సమస్యకు పరిష్కారం చూపాలి.**

**మిల్లులు మూతపడితే కార్మికుల ఉపాధికి తీవ్ర ఇబ్బందులు**

అల్లాదుర్గం. మనం న్యూస్( సెప్టెంబర్19 )రైస్ మిల్లర్ల సమస్యలు ప్రభుత్వం గుర్తించి పరిష్కారానికి చొరవ చూపాలని మండలంలోని ఆయా గ్రామాల రైస్ మిల్లుల యజమానులు కోరుతున్నారు. జిల్లాలోని పలు మిల్లులలో ప్రస్తుతం ధాన్యం నిల్వలు ఉన్నాయని, వాటిని సకాలంలో అధికారులు తీసుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. మిల్లులో ఉన్న నిల్వదాన్యం క్లియర్ కాకముందే మరో రెండు నెలల్లో కొత్త ధాన్యం మార్కెట్కు వచ్చే పరిస్థితి ఉందని, ఇప్పటికే ఉన్న నిలువలకు తోడు కొత్త ధాన్యం చేరితే దానిని ఎక్కడ నిల్వ చేయాలనే సమస్య తలెత్తుతుందని ఈ సమస్యకు అధికారులు పరిష్కారం చూపాలన్నారు. అదేవిధంగా రైస్ మిల్లులపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నాయని వారికి ఉపాధి కోల్పోయే ఆస్కారం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో రైస్ మిల్లు లో 50 మంది వరకు కార్మికులకు ఉపాధి లభిస్తుందని, మిల్లులు మూతపడే పరిస్థితి నెలకొంటే కార్మికులు ఉపాధి కోల్పోయే ఆస్కారం ఉందని తెలిపారు. మిల్లుల కార్యక్రమాలు సజావుగా సాగేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైస్ మిల్లుల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటే సమస్య పరిష్కారానికి ఆస్కారం ఉంటుందన్నారు. రైస్ మిల్లర్ల సమస్యను కేవలం వ్యాపార సమస్యగా చూడకుండా, రైతుల ధాన్యం నిల్వ, రవాణా, కార్మికులతో ముడిపడి ఉన్న అంశంగా ప్రభుత్వం పరిగణించాలని వారు విజ్ఞప్తి చేశారు. అధికారులు వెంటనే రైస్ మిల్లుల అసోసియేషన్ ప్రతినిధులతో చర్యలు జరిపి సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారం చూపాలని కోరారు.



# మహిళ గౌరవానికి భంగం

## హఫీజ్‌పేట్ ఘటనపై మానవ హక్కుల సంఘం ఫైర్

నారాయణఖేడ్, సెప్టెంబర్ 19(మనం న్యూస్): హఫీజ్పేట్లో మహిళపై దాడికి పాల్పడినట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోలో కనిపిస్తున్న రైల్వే హోంగార్డు తీరుపై ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మండిపడింది. మహిళ గౌరవానికి భంగం కలిగించిన ఆ హోంగార్డును వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు డిమాండ్ చేశారు.

శనివారం నారాయణఖేడ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శుక్రవారం రాత్రి హఫీజ్పేట్లో ఓ మహిళపై రైల్వే హోంగార్డు దాడికి పాల్పడిన వీడియో చూసి తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. మహిళను కొట్టడంతో పాటు జుట్టు పట్టుకుని రోడ్డుపై ఈడ్చుకెళ్లడం అత్యంత దారుణమని, ఇది మానవ హక్కుల ఉల్లంఘనే అని పేర్కొన్నారు.




ప్రజలకు రక్షణ కల్పించాల్సిన సిబ్బందే ఇలా మహిళ అని చూడకుండా క్రూరంగా ప్రవర్తించడం సిగ్గుచేటని, ఇలాంటి ఘటనలు పోలీసు వ్యవస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తాయన్నారు. ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత హోంగార్డుపై కఠినమైన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహిళల గౌరవం, భద్రతకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు తమ సంస్థ పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర నాయకులు డాక్టర్ డి. ఓంప్రకాష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖైసర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ ఎమ్మెల్యే సోదరుడు సుధాకర్ రెడ్డి జన్మదినం - అభిమానుల సందడి

నారాయణఖేడ్, సెప్టెంబర్ 19(మనం న్యూస్): నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి నివాసంలో ఆయన సోదరుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు, అభిమానుల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి సుధాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా సత్కరించారు.



ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ బాధ్యులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బిఆర్‌యస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం

**బి ఆర్ యస్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి.**



అక్కన్నపేట సెప్టెంబర్ 19 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకనే ప్రజల దృష్టి మళ్ళీౌచౌదు ప్రయత్నం చేస్తుంది

అసెంబ్లీ సమావేశాలలో ప్రజా సమస్యలపై నిలదిస్తారు అనే ఉదేశ్యం తోనే బి ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నూౕడి ప్రభుత్వం బహిష్కరించింది బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి శాసన సభ ఎన్నికలలో ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి వాటిని అధికారం లోకి వెయ్యి రోజులు గడిచిన అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుంది అని ఆరోపిస్తున్నాం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలాని ప్రధాన ప్రతి పక్ష పార్టీ గా బి ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్యే లు అడుగుతే కాంగ్రెస్ ప్రభుత్వం సరిఅయిన సమాధానం చెప్పకుండా తప్పించుకునౌదుకు బి ఆర్ యస్ నాయకుల పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు దిగుతు ఇబ్బందులు గురి చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రచారాలకు అర్భటాలకు మాత్రమే పరిమితం అయిన్ది తప్ప ప్రజలకు చేసింది ఎమి లేదు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి తెల్లవారితేనే ప్రతి రోజు మాజీ ముఖ్య మంత్రి కే సి ఆర్ నే తిట్టడం పనిగా పెట్టుకున్నారు కనీసం అసెంబ్లీ సమావేశాలలోనైన ప్రజల కోసం గోౕత్తేత్తి మాట్లాడుదాం అని బి ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్యే లు అనుకుంటే కనీసం అసెంబ్లీలో సమావేశాలలో మాట్లాడ కుండా మొత్తం మంది బి ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి మాట్లాడకుండా అవకాశం లేకుండా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం బయట మాట్లాడుతే కక్ష సాధింపు చర్యలతో భయభ్రాంతులకు గురి చేయడానికి ప్రయత్నం చేస్తుంది ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్ళీౌచేందుకు బి ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్యే ల పై భూముల గురించి అనేక ఆరోపణలు చేస్తుహడావిడిల తో కాలం గడుపుతుంది తప్ప ప్రజలకు చేసేది ఎమి లేదు కనీసం ఇప్పటికైన బి ఆర్ యస్ పార్టీ కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేకుంటే రానున్న రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వం పై బి ఆర్ యస్ పార్టీ పోరాటం చేస్తాం తెలుపుతున్నాం ఈ విలేకరుల సమావేశం లో బి ఆర్ యస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుకొండా రవీందర్ మ్యాకల కుమారస్వామి జక్కుల అశోక్ గోంగళ శ్రీనివాస్ మడక లింగయ్య పాలుగోన్నారు



# జయములిమ్ము గణేశా..

**- గణనాథునికి కాట శ్రీనివాస్ గౌడ్ పూజలు**

**- వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు**

అమీన్ పూర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : పటాన్చెరు నియోజకవర్గంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గణనాథుడి నామస్మరణతో గల్లి గల్లి వాడవాడలు మార్మోగుతున్నాయి. వినాయకుల మండపాల వద్ద ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు బీరంగూడలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బీరంగూడ గుట్ట కమాన్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు కాట శ్రీనివాస్ గౌడ్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో అంతా బాగుండాలని కోరారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గణనాథుడిని కోరినట్లు తెలిపారు.

కార్యక్రమంలో బీరంగూడగుట్ట ఆలయాలు కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు శశిధర్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డకు పెద్దన్నలా అండ..

**ఎంబీబీఎస్ చదువుకు హరీశ్ రావు భరోసా**

**- అభయం ఇచ్చి.. అండగా నిలిచి.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న హరీశ్ రావు**

**- కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన అఖిలకు రూ.70 వేల ఆర్థిక సహాయం**

**- పేద విద్యార్థుల వైద్య విద్యకు అండగా ఉంటానని భరోసా... పీజీ వైద్య విద్య వరకు సహాయం చేస్తానని హామీ**



మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ సెప్టెంబర్ 19: ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావిస్తూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సహాయ సహకారాలు అందిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

తాజాగా ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమయ్యే పరిస్థితిలో ఉన్న నిరుపేద విద్యార్థిని అఖిలకు హరీశ్ రావు అండగా నిలిచారు. కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన అఖిలకు కాలేజీ, ట్యూషన్ తదితర ఖర్చుల కోసం రూ.70 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

నాలుగేళ్ల క్రితం అఖిల తండ్రిని కోల్పోయింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో తన చదువును కొనసాగించడం కష్టంగా మారిన సమయంలో అఖిల తన బంధువులతో కలిసి హరీశ్ రావును ఆశ్రయించింది. విషయం తెలుసుకున్న హరీశ్ రావు అఖిల చదువుకు అండగా నిలిచారు.

సిద్దిపేటలోని మెరీడియన్ విద్యాసంస్థల నిర్వాహకులతో స్వయంగా మాట్లాడి అఖిలను 9వ తరగతి నుంచి 10వ తరగతి, ఇంటర్ వరకు చదివేలా సహకరించారు. చదువులో ముందుకు సాగుతూ వైద్యురాలు కావాలన్న అఖిల కోరికను ప్రోత్సహించి నీట్ పరీక్ష రాయాలని సూచించారు.

ఎంబీబీఎస్ సీటు ఎక్కడ వచ్చినా ఫీజులు, చదువు ఖర్చుల విషయంలో తాను అండగా ఉంటానని అఖిలకు హరీశ్ రావు భరోసా కల్పించారు. అంతేకాకుండా అఖిలను, ఆమె తల్లి రేణుకను తన ఇంటికి ఆత్మీయంగా ఆహ్వానించి భోజనం పెట్టి, ఎలాంటి ఆందోళన చెందవద్దని, మెడికల్ సీటు వచ్చిన తర్వాత చదువు విషయంలో తానే చూసుకుంటానని ధైర్యం చెప్పారు.



హరీశ్ రావు ఇచ్చిన ప్రోత్సాహంతో అఖిల నీట్ పరీక్ష రాసి, తాజాగా కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. శనివారం అఖిల స్వయంగా హరీశ్ రావును కలిసి తనకు మెడికల్ సీటు వచ్చిన విషయాన్ని తెలియజేయడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం అఖిలకు రూ.70 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

అంతేకాకుండా ఎంబీబీఎస్ విద్యతో పాటు భవిష్యత్లో పీజీ వైద్య విద్యను పూర్తి చేసే వరకు కూడా తన వంతు సహకారం అందిస్తానని హరీశ్ రావు మరోసారి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

**హరీశ్ అన్నకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం**

తమ కుటుంబానికి హరీశ్ రావు పెద్దన్నలా అండగా నిలిచారని అఖిల తల్లి రేణుక, అఖిల తెలిపారు. భర్తను కోల్పోయిన తర్వాత పిల్లల చదువులు, కుటుంబ పోషణ విషయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఆ సమయంలో హరీశ్ రావు తమ కుటుంబానికి అండగా నిలిచారని పేర్కొన్నారు.

తమకు ఇల్లు లేదని చెప్పినప్పుడు డబుల్ బెడ్రూం ఇల్లు అందించారని, పిల్లల చదువుకు ఇబ్బందులు ఎదురైనప్పుడు విద్యాభ్యాసానికి సహకరించారని వారు తెలిపారు. ఇప్పుడు రెండో బిడ్డ అఖిల మెడిసిన్ చదువుకు కూడా ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలిచారని పేర్కొన్నారు.

తమ కుటుంబానికి పెద్ద కొడుకులా, పిల్లలకు పెద్దన్నలా హరీశ్ రావు అండగా నిలిచారని, ఆయన చేసిన సహాయాన్ని జీవితాంతం మరచిపోలేమని అఖిల తల్లి రేణుక, అఖిల కృతజ్ఞతలు తెలిపారు.

పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో తమ కలలను వదులుకోకుండా వారికి విద్యాపరంగా అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.





## లతీఫ్ రోడ్డును 40 అడుగుల వెడల్పునకు విస్తరిస్తాం!

అక్రమ ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించు కుంటాం

లతీఫ్ రోడ్డును పరిశీలించిన మున్సిపల్ కమిషనరు ప్రభాకర్

జహీరాబాద్ సెప్టెంబరు 2 మనం న్యూస్: లతీఫ్ రోడ్డును 40 అడుగుల వెడల్పునకు విస్తరిస్తామని జహీరాబాద్ మున్సిపల్ కమిషనరు జి ప్రభాకర్ యాదవ్ తెలిపారు. ఈ రోడ్డుకిరువైపున అక్రమ ఆక్రమణలు చేసుకున్న వారు తమ,తమ ఆక్రమణలను ఈనెల 21వ తేదిలోగా తొలగించు కోవాలని ఆయన కోరారు. ఈ రొడ్డు పనులకు వీలుగా, ఆ రోడ్డు వెంబడి ఆక్రమణలు చేసిన వారు తమ, తమ ఆక్రమణలను తొలగించు కోవాలని ఆయన అన్నారు. ఈ మేరకు అక్రమ ఆక్రమణదారులు లిఖితపూర్వక హామీ ఇచ్చారని కూడా కమిషననరు తెలిపారు.

సంబంధిత వ్యక్తులందరూ రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిర్ణీత గడువులోగా ఆక్రమణలను తొలగించాలని కోరారు. అంతకుముందు మున్సిపల్ కమిషనరు ప్రభాకర్ యాదవ్ లతీఫ్ రోడ్డును ఆ ప్రాంత కౌన్సిలరు మొహమ్మద్ జహాంగిర్ ఖురేషితో కలిసి ప్రత్యేకించి పరిశీలించారు. అనంతరం ఆయన ఆ ప్రాంత వ్యాపారులతో కూడా ప్రత్యేకించి మాట్లాడారు.



## మహీంద్రా కాలనీలో అట్టహాసంగా హరినామ సంకీర్తన

జహీరాబాద్ సెప్టెంబరు 19 మనం న్యూస్: గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా జహీరాబాద్ మహీంద్రా టెక్నీషియన్స్ కాలనీలో జరిగిన హరినామ సంకీర్తన ఆద్యంతం అట్టహాసంగా జరిగింది. టెక్నీషియన్స్ కాలనీ ఆహ్వానం మేరకు జహీరాబాద్ నగర సంకీర్తన బృందం హరినామ సంకీర్తన, భజన్ జామింగ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. సంకీర్తన బృందం ఆలపించిన గీతాలకు మహీంద్రా ఉద్యోగులు, వారి కుటుంబికులు నృత్యాలు చేస్తూ తన్మయత్వంలో మునిగిపోయారు. రెండు గంటలపాటు జరిగిన సంకీర్తన లో భక్తులు లయబద్ధంగా అడుగులు వేస్తూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు సంకీర్తన బృందానికి ఘనంగా సన్మానించింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు
- భక్తిశ్రద్ధలతో బ్లాసమ్ హైట్స్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు
- గణనాథుడిని దర్శించుకుని ఎంపీ ప్రత్యేక పూజలు
- అన్నదాన కార్యక్రమంలో స్వయంగా వడ్డించిన మెదక్ ఎంపీ







రామచంద్రపురం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):

గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కోరారు.

పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్లాసమ్ హైట్స్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్రావు సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎంపీ రఘునందన్రావు పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా అన్నం వడ్డిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్రావు మాట్లాడుతూ.. వినాయక చవితి మన సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పే పవిత్రమైన పండుగ అని అన్నారు. గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావనతో పాటు ఐక్యత, సోదరభావం పెంపొందుతాయని తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలనీ కోరారు. వినాయక ఉత్సవాల సందర్భంగా నిర్వహించే అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని రఘునందన్రావు అన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలకు ఎల్ఈడిలైట్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ నేత కెపిఆర్







జహీరాబాద్ సెప్టెంబరు 19 మనం న్యూస్: కోహిర్ మండలం లో ఏ ఒక్క గిరిజన తండాల్లో చీకటి ఉండొద్దన్న లక్ష్యంతో పలు తాండాలకు ఎల్ఈడి లైట్లను పంపిణీ చేశామని జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె ప్రసాద్ రెడ్డి తెలిపారు. కోహిర్ మండలం లోని గోపి నాయక్ తాండ, లాల్ సింగ్ తాండ, బడం పేట్ తాండ మనియారత మనియార్ పల్లి తాండ ప్రజల విజ్ఞప్తి మేరకు ఎల్ఈడిలైట్లను పంపిణీ చేశారు. గతంలో సేడియర్ గుట్ట తాండకు కూడా ఎల్ఈడి లైట్లు అందజేశారు.ఈ సందర్భంగా తాండ వాసులు మాట్లాడుతూ, తాండలు ఏర్పడిన నాటి నుంచి తమ ప్రాంతాల సమస్యలను నాయకులు పెద్దగా పట్టించుకో లేదని, ప్రసాద్ రెడ్డి స్వయంగా తాండలకు వచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా తమకు అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, రాబోయే ఎన్నికల్లో ఆయన వెంట నడుస్తామని తెలిపారు. తాండల నుంచే ప్రసాద్ రెడ్డి అడుగులు ముందుకు పడటం సంతోషక రమని పలువురు గిరిజన సంఘాల నాయకులు పేర్కొంటూ, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిచరాగడి తాండ సర్పంచ్ కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, సజ్జాపూర్ ఉప సర్పంచ్ మైసయ్య, గుడిగ్యార్ పల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కాంటెస్టెడ్ అభ్యర్థి సుభాష్ రాథోడ్, లాల్ సింగ్ తాండ వార్డు సభ్యులు సంతోష్ రాథోడ్, జైపాల్ నాయక్, సుధాకర్, నాగేష్, కిషన్, మోతిరం, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నప్రసాద వితరణ..





ఛత్రినాక మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో 59వ వార్షిక గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం నాడు గణపతికి ప్రత్యేక పూజలు, నైవేద్య సమర్పణ మహా హారతి ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ ఏర్పాటుకు సహకరించిన ఈ.రేవంతి, ఈ.శ్రీనివాస్ కుటుంబ సభ్యులను మిత్ర యువజన సంఘం తరపున శాలువ కప్పి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, ప్రతినిధులు బి.కోటేశ్, బి.నితిన్ చారి, రిషిరాజ్, బి.వెంకటేష్, కె.సరోజ్, దుర్గా ప్రసాద్, బి.శివ, ముకేష్, సాయి, సుశ్రీత్, నిక్షిత్, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. దాదాపు 550 మంది స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

# నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్





ప్రత్యేక లైట్లు, భారీ క్రేన్లతో పటిష్ట ఏర్పాటు.
గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ : చిన్న పాపని. కుమార్ గౌడ్.

గుమ్మడిదల ( మనం న్యూస్ ) సెప్టెంబర్ 19 : గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని చెరువుల్లో గణేష్ నిమజ్జనం కోసం చేపడుతున్న ఏర్పాట్లను గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని. కుమార్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ దశరథ్, గుమ్మడిదల ఎస్సై అరుణ్ కుమార్, వాటి కౌన్సిలర్లతో కలిసి శనివారం నాడు పరిశీలించారు. నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక విద్యుత్ దీపాలు, భారీ క్రేన్లు, భద్రతా చర్యలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు, ఇతర అవసరమైన వసతులను ఏర్పాటు చేస్తున్నారు. నిమజ్జనం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి వారు సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఉత్సవాల నిర్వాహకులు, యువకులు, భక్తులు చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువుల్లోకి దిగవద్దని వారు సూచించారు. నిమజ్జన సమయంలో పోలీస్ మరియు మున్సిపల్ సిబ్బంది సూచనలు పాటిస్తూ వారికి వినాయక నిర్వాహకులు సహకరించాలని కోరారు. నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, సి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చిమ్ముల. గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు గిద్దె. విజయలక్ష్మి, శ్రీ చూర్ణం. చక్రపాణి, నాయకులు ఆలేటి. శ్రీనివాస్ రెడ్డి, ఆకుల. సత్యనారాయణ, పొన్నాల. శ్రీనివాస్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర కీలకం

**అంతకపేట గ్రామంలో సురక్షా నేత్రలో భాగంగా 8 సీసీ కెమెరాల ప్రారంభం**



అక్కన్నపేట సెప్టెంబర్ 19(మనం న్యూస్): సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని అక్కనపేట్ మండలం అంతకపేట గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మి పెరుమాళ్ (ఐపీఎస్ ) చొరవతో ప్రారంభించిన సిద్దిపేట్ సురక్షా నేత్ర కార్యక్రమంలో భాగంగా 8సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐ శ్రీధర్ ఎస్సై ప్రశాంత్ అక్కన్నపేట హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణ, నేరస్తుల కదలికలపై నిఘా మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను పర్యవేక్షించడంతో పాటు, నేరాలు జరిగిన సందర్భంలో దర్యాప్తుకు అవసరమైన ఆధారాలను సేకరించడంలో కూడా ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత సిబ్బందిని అధికారులు అభినందించారు.



# మర్పల్లి పాఠశాలలో పోషక సంబరాలు

**విద్యార్థులచే రకరకాల ఆహార పదార్థాల ప్రదర్శన**

మనం న్యూస్ - రేగోడ్ సెప్టెంబర్ 19: రేగోడ్ మండలంలోని మర్పల్లి ప్రాథమిక పాఠశాలలో పోషక సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి నర్సింలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు, సంప్రదాయ ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులకు సమతుల్య ఆహారం, పోషక విలువలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుప్రియ, ఆదిత్య గౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనంలో డీజేలు వాడితే చర్యలు : ఎస్ఐ ఆరోగ్యం



వర్గల్ సెప్టెంబర్ 19(మనం న్యూస్): వర్గల్ మండల పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా డీజేలు వినియోగించరాదని గౌరారం ఎస్ఐ జె.ఆరోగ్యం నిర్వాహకులకు సూచించారు.నిమజ్జనం సమయంలో డీజేలు ఏర్పాటు చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.

చిన్న పిల్లలు చెరువులు, నీటి వనరుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జన ర్యాలీలో విద్యుత్ వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి సుచరిత**



అల్లాదుర్గం.. మనం న్యూస్ సెప్టెంబర్ 19) ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సాయం అందించాలని అల్లాదుర్గం సివిల్ కోర్ట్ న్యాయమూర్తి సుచరిత అన్నారు. ప్రపంచ బదిరుల దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి చికిత్స పొందుతున్న రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు వినికిడి లోపం ఉన్న వారికి సమాజంలో, ప్రభుత్వ కార్యాలయాల్లో సమాన అవకాశం, తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో డ్యాక్టర్ సారిక, తదితరులు పాల్గొన్నారు.



# రామవరంలో డిజిటల్ క్రాప్ సర్వే

అక్కన్నపేట సెప్టెంబర్ 19 (మనం న్యూస్): అక్కన్నపేట: మండలంలోని రామవరం గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులు తమ భూముల్లో వేసిన పంటల వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సర్వే ఆధారంగానే రైతులకు కనీస మద్దతు ధరకు పంట అమ్ముకునే అవకాశం, ఎరువులు, విత్తనాల సరఫరా ఉంటుందని తెలిపారు. కావున సర్వేయర్లు పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతులు సాగు చేస్తున్న పంట రకాలను సరిగ్గా తెలిపి సహకరించాలని కోరారు.సన్నరకం వరి వేసిన రైతులు డీలర్ వద్ద విత్తనం తీసుకున్న రశీదును తప్పనిసరిగా తీసుకొని ఆన్లైన్ చెపించుకోవలసిందిగా మరియు, లోకల్ సీడ్ వేసిన వారు (ఏఈఓ) వద్ద ఆన్లైన్ చేయించుకోవాలని, అప్పుడే ప్రభుత్వం అందించే బోనస్ వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

# పసి ప్రాణానికి పునర్జన్మ...980 గ్రాముల శిశువుకు అరుదైన చికిత్స

**శిశురక్ష ఆసుపత్రి వైద్యులను అభినందించిన జగ్గారెడ్డి.**

**నెలలు నిండకముందే పుట్టిన తమ బాబు ఆరోగ్యం అత్యంత విషమంగా ఉందని జగ్గారెడ్డి వద్దకు వచ్చిన తల్లిదండ్రులు**

**సంగారెడ్డిలోని శిశురక్ష చిల్డ్రన్స్ ఆసుపత్రిలో చేర్పించిన జగ్గారెడ్డి**

**50 రోజులపాటు చికిత్స అందించి బిడ్డకు పునర్జన్మ నిచ్చిన శిశురక్ష ఆసుపత్రి వైద్యులు.**

**ఆసుపత్రికి వచ్చి శిశురక్ష ఆసుపత్రి డాక్టర్లను, యాజమాన్యాన్ని అభినందించిన జగ్గారెడ్డి**





సంగారెడ్డి సెప్టెంబర్ 19 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణంలోని శిశురక్ష చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్లు అరుదైన చికిత్స అందించి నవజాత శిశువు ప్రాణాలను కాపాడారు. నెలలు నిండకముందే, కేవలం 980 గ్రాముల బరువుతో జన్మించిన శిశువుకు పునర్జన్మనిచ్చారు. ఊపిరితిత్తులు డెవలప్ కాకపోవడంతో పాటు కిడ్నీలు పనిచేయకపోవడంతో డయాలసిస్ చేయాల్సి వచ్చింది. వెంటిలేటర్ పై శిశువును ఉంచి విజయవంతంగా చికిత్స అందించారు. 50 రోజుల చికిత్స తర్వాత ఆ పసి బిడ్డ బరువు 1.6 కిలోలకు పెరిగింది.

### ఆసుపత్రికి వెళ్లి అభినందించిన జగ్గారెడ్డి

అత్యంత విషమంగా ఆరోగ్య పరిస్థితి ఉన్న నవజాత శిశువును శిశురక్ష ఆసుపత్రి డాక్టర్లు బతికించారని తెలుసుకున్న జగ్గారెడ్డి స్వయంగా అక్కడికి వెళ్లారు. నవజాత శిశువును చూసి, డాక్టర్లను ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. హైదరాబాద్ కి వెళ్లాల్సిన అవసరం లేకుండా సంగారెడ్డి లోనే అత్యాధునిక వైద్య సేవలు అందించి, పసిబిడ్డకు ప్రాణం పోసిన తీరును ఆయన ప్రశంసించారు. శిశు రక్ష ఆసుపత్రి డాక్టర్లు ఆ శిశువును కంటికి రెప్పలా కాపాడి, ఆ తల్లిదండ్రుల కళ్ళల్లో సంతోషం నింపారని ఆయన వివరించారు.

### సగం బిల్లు మాత్రమే తీసుకున్న ఆసుపత్రి యాజమాన్యం

50 రోజుల చికిత్స కు గాను దాదాపు నాలుగు లక్షల పైగా బిల్లు అయింది. శిశువు తల్లిదండ్రులు రెండు లక్షల వరకు చెల్లించారు. మిగతా మొత్తాన్ని తాను చెల్లిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. కానీ ఆసుపత్రి యాజమాన్యం బిల్లులో సగం మినహాయింపు ఇచ్చింది.

# ఒకే ఇంట్లో ముగ్గురు డాక్టర్లు, విద్యకు నిలువెత్తు నిదర్శనం

### మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన బానోతు శ్రీరాం కు అభినందనలు

హుస్నాబాద్, రిపోర్టర్ :సెప్టెంబర్ 19 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన జూనియర్ లెక్చరర్ బానోతు వాల్యానాయక్ హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా ఉద్యోగం చేస్తున్నారు. తన ముగ్గురు సంతానాన్ని ఉన్నత విద్యను అందిస్తూ డాక్టర్లుగా చదివిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.తన పిల్లలను ఎలా తీర్చిదిద్దాలో ఏలా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలో ఈ కుటుంబాన్ని చూసి నేర్చుకోవాల్సిన అవసరం సమాజంపై ఎంతైనా ఉంది. బానోతు బిచ్చమ్మవాల్యా నాయక్ ల ముగ్గురు పిల్లలు పవిత్రమైన వైద్య వృత్తిలో చదువుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే కుమార్తె బానోతు కృష్ణవేణి వరంగల్ ప్రతిభ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతూ వైద్యురాలు కాబోతుంది,పెద్ద కుమారుడు బానోతు సంతోష్ కాకతీయ యూనివర్సిటీలో బి ఫార్మసీ మూడవ సంవత్సరం చదువుతున్నాడు.చిన్న కుమారుడు బానోతు శ్రీరాం భద్రాది కొత్తగూడెం మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం





ఎంబిబిఎస్ సీటు సాధించి కుటుంబంలో రెండవ డాక్టర్ గా అడుగుపెట్టబోతున్నాడు. ఆ ఉన్నత విద్య కుటుంబంలో చదువే ఆస్తిగా, విద్యే శక్తిగా నమ్మిన ఆ తండ్రి కృషికి ఇది ప్రతిఫలం.ఒక లెక్చరర్ గా ఎంతో మందికి విద్యను పంచుతూనే, తన పిల్లలను కూడా ఉన్నత వైద్యులుగా తీర్చిదిద్దుతున్న ఆయనకు పలువురు నాయకులు విద్యావంతులు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బానోతు వాల్యా మాట్లాడుతూ తన ముగ్గురు పిల్లలు ఉన్నత విద్యావంతులుగా చదువుకోవడం డాక్టర్లుగా ప్రయోజకులు అవుతున్నారని ఆనందం వ్యక్తం చేస్తూ ప్రతి కుటుంబంలో పిల్లలకు ఉన్నత విద్యబుద్దులు నేర్పాలని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ప్రతి విద్యార్థి సమాజంలో ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేయాలని తల్లిదండ్రులను కోరుతున్నారు.

### ఈ ఆనందకర సందర్భంలో ఆ కుటుంబ విద్యార్థులకు సన్మానం

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బీజేపీ ఎస్టి సెల్ అధ్యక్షుడు లావుడ్యా రాజన్ నాయక్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని బానోతు శ్రీరామ్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఒకే కుటుంబం నుండి ఇద్దరు ఎంబిబిఎస్ డాక్టర్లు,ఒకరు ఫార్మసిస్ట్ ఇది మన హుస్నాబాద్ గడ్డకే గర్వకారణమని కొనియాడారు.చిన్న తమ్ముడికి భవిష్యత్తులో గొప్ప డాక్టర్ గా ఎదగాలని ఆకాంక్షించారు.

# స్థానిక యువతకు స్థానిక పరిశ్రమాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

మనం న్యూస్ కొండాపూర్ 19.09.2026: కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామంలో డివైఎఫ్ఐ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి డివైఎఫ్ఐ మాజీ జిల్లా మాణిక్యం నాయకులు జిల్లా కార్యదర్శి బాబురావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ృఊఐ మాజీ జిల్లా నాయకులు మాణిక్యం జిల్లా కార్యదర్శి బాబురావు లు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు.

అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు నిరుద్యోగులందరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని,జాబ్ క్యాలెండర్ ప్రకటించి నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఎన్నికల మేనిఫెస్టోలో యూత్ డిక్లరేషన్ ని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయిన ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ తో పాటు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు.సమగ్రమైన వివరాలతో జాబ్ క్యాలెండర్ను ప్రకటించి ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వేయాలన్నారు. అదేవిధంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు ఇవ్వాలని,స్వయం ఉపాధి రుణాలపై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించి లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం లేదు.దరఖాస్తులకే పరిమితం కాకుండా అర్హులైన నిరుద్యోగ యువత అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందించాలన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠినమైన చర్యలు తీసుకోవాలని, నిరంతర నిఘా అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేసి విద్యార్థి, యువత ప్రాణాలను రక్షించాలని అన్నారు.కొండాపూర్ మండలంలోని అనేక పరిశ్రమలు ఉన్న స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు. ఇక్కడి వనరులను అన్నిటిని ఉపయోగించుకొని పరిశ్రమలు స్థానికత పేరుతో ఉద్యోగాలు ఇవ్వకుండా స్థానిక యువతను మోసం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వమే స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు

ఈ సందర్భంగా మల్లెపల్లి గ్రామ డివైఎఫ్ఐ నూతన కమిటీని 17 మందితో ఎన్నిక చేసుకోవడం జరిగింది, గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా సతీష్, ఆదిత్య ఎన్నిక య్యారు గ్రామ ఉపాధ్యక్షులు కృపా సాగర్, సహాయ కార్యదర్శి తరుణ్, కమిటీ సభ్యులు సునీల్, రాజేంద్ర, రామ్ చరణ్, అరవింద్, అనిల్, జగన్, జగదీష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు సురేష్ ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# నారాయణఖేడ్‌కు దక్కిన (డిసిసి)పీఠం

## - సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పటోళ్ల చంద్రశేఖర్ రెడ్డి నియామకం

నారాయణఖేడ్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలపై ఏఐసిసి అధిష్టానం పచ్చజెండా ఊపింది. సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డి సి సి) అధ్యక్షుడిగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన అగ్రశ్రేణి నాయకులు, మాజీ డిసి అధ్యక్షులు పటోళ్ల చంద్రశేఖర్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ మేరకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ శనివారం (సెప్టెంబర్ 19) అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో ఈ నియామకాలు జరిగినట్లు తెలిపారు.

సంగారెడ్డి జిల్లా ఏర్పడిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో చంద్రశేఖర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. పార్టీకి కష్టకాలంలో అండగా నిలబడి, నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడంలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా



అధిష్టానం మరోసారి ఆయనకు అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది.ఎమ్మెల్యే పటోళ్ల సంజీవ రెడ్డి సోదరుడిగా, నారాయణఖేడ్ నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ను కలిగి ఉన్న నాయకుడిగా చంద్రశేఖర్ రెడ్డికి జిల్లా వ్యాప్తంగా మంచి పట్టు ఉంది.

### నియోజకవర్గంలో సంబరాలు..

చంద్రశేఖర్ రెడ్డి నియామక వార్త తెలియగానే నారాయణఖేడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. నారాయణఖేడ్, కంగ్టి, మనూర్, కల్హేర్, నాగల్ గిద్ద, సిర్గాపూర్ మండలాల్లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్నారు.


ALL INDIA CONGRESS COMMITTEE

K.C. Venugopal, M.P.
General Secretary

24, AKBAR ROAD
NEW DELHI-110 011

September 19, 2026

PRESS RELEASE

Hon'ble Congress President has approved the proposal for the appointment of the Presidents of the following District Congress Committees in Telangana, under Sangathan Srijan Abhiyan, with immediate effect.

1. Ramagundam Corporation - Shri MD. Mustafa
2. Ranga Reddy - Smt. Chigirintha Parijatha
3. Sanga Reddy - Shri Patolla Chandrasekhar Reddy

(K. C. Venugopal)

ఈ సందర్భంగా పటోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని పేర్కొన్నారు.

వీరితో పాటు రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడిగా ఎండి. ముస్తఫా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా చిగిరింత పారిజాత నియమితులయ్యారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐఐటీ మద్రాస్ 'స్కూల్ కనెక్ట్' పోస్టర్ ఆవిష్కరణ

అల్లాదుర్గ.. మనం న్యూస్ సెప్టెంబర్ 19)..ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐఐటీ మద్రాస్ (ఇ్నఉ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్' ప్రచార పోస్టర్లు శనివారం ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమ సమన్వయకర్త (ఖ్కిఇ) డాక్టర్ హల్లే దత్తు మాట్లాడుతూ, గత ఏడాది నలుగురు విద్యార్థులు ఈ కోర్సులను పూర్తి చేయగా, ప్రస్తుత విద్యాసంవత్సరం మొదటి విడతలో ఇప్పటికే 17 మంది విద్యార్థులు డేటా సైన్స్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక కోర్సుల్లో చేరారని తెలిపారు. తరగతుల ప్రారంభం: అక్టోబర్ 5, 2026 రిజిస్ట్రేషన్ల ఆఖరి తేదీ: సెప్టెంబర్ 30, 2026 (ఫీజు్ట 500) అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి వేసవిలో ఐఐటీ మద్రాస్ క్యాంపస్ సందర్శన అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## జహీరాబాద్లో ఘనంగా రాధాష్టమి ఉత్సవాలు

జహీరాబాద్ సెప్టెంబరు 19 మనం న్యూస్: రాధాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని హనుమాన్ మందిరంలో శనివారంనాడు రాధాష్టమి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభోవపేతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాదేవికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం భక్తుల సమక్షంలో ఆరతి నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశిష్ కృష్ణ శాస్త్రి మహారాజ్ ఆధ్వర్యంలో రాధాదేవి అభిషేక క్రతువును శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు రాధాదేవి కీర్తనలు ఆలపిస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కీర్తనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.అనంతరం రాధాదేవికి మహా ఆరతి నిర్వహించారు. ఉత్సవానికి హాజరైన భక్తులు రాధాదేవి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. రాధాష్టమి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాధారాణి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం లో రాం రతన్ సార్డా, గురు లింగప్ప గాదిగే, ఎన్నం రఘు, మల్లికార్జున్, మోహన్ రెడ్డి, కిషోర్ సార్డా, వెంకటేశం గుప్తా, సుదర్శన్ రాజు, వందన సార్డా, సంగీత రెడ్డి, అర్చన సార్డా, ఘన్ శ్యామ్ జాజు, నగర సంకీర్తన బృందం, ఏకాదశి భజన మండలి, మహేశ్వరి సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను గాలికొదిలేస్తే సహించం

- ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్
- విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం
- 90 ఏళ్లుగా విద్యార్థుల హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ పోరాటం
- స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి
- మత రాజకీయాల కోసం విద్యార్థులను ఉపయోగిస్తే ప్రతిఘటిస్తాం...

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ సెప్టెంబర్ 19: భారతదేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘంగా, విద్యార్థుల హక్కులు, విద్యారంగ పరిరక్షణ కోసం 90 ఏళ్లుగా నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ అన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కార్యక్రమాల సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 90వ వార్షికోత్సవాల వాల్ పోస్టర్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులతో కలిసి జేరిపోతుల జనార్ధన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ నేటికి 90 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం, విద్యా రంగ పరిరక్షణ కోసం నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. విద్య ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అనేక ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు.

ప్రస్తుత పరిస్థితుల్లో విద్యారంగంలో పెరుగుతున్న ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను అడ్డుకోవడంతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు అందాల్సిన స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. విద్యార్థులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి, పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో 90వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వార్షికోత్సవాల్లో విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్ విద్యార్థి ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో విద్యార్థులను మత రాజకీయాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నాలను వ్యతిరేకిస్తామని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతామని జేరిపోతుల జనార్ధన్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జిల్లా నాయకులు బత్తుల రంజిత్, సందీప్, సాయి ప్రమోద్, ప్రణవ్, రోహిత్, వినయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో జరిపుకోవాలి

వినాయక నిమజ్జనాలు జరగనున్న చెర్వులను సందర్శించి, భద్రత ఏర్పాట్లను పరిచిలిన జిల్లా ఎస్పీ.

జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు.

శోభాయాత్ర మార్గాల్లో రోడ్ల పరిస్థితి, మరమ్మతులు, నిమజ్జన ప్రాంతంలో బారికేడింగ్, లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లపై సంభందిత అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ.





సంగారెడ్డి సెప్టెంబర్ 19 మనం న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వినాయక శోభా యాత్ర, నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తెలిపారు. ఈ సందర్భంగా హత్నూర మండలం, దౌల్తాబాద్, బోరపట్ల గ్రామాలలో నిమర్జనాలు జరగనున్న చెర్వులను సందర్శించి, భద్రత ఏర్పాట్ల పై అధికారులతో సమీక్షించారు. నిమార్జనాలు ప్రశాంతంగా జరిగేలా అవసరమైన లైట్స్, క్రేన్లు, జగ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. గణేష్ శోభాయాత్రలు జరిగే మార్గాల్లో రోడ్ల పరిస్థితి, అవసరమైన మరమ్మతులు, చెర్వుల వద్ద బారికేడింగ్, భద్రతా లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన ఏర్పానను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో హత్నూర ఏంఆర్ఓ షేక్ పర్వీన్, జిన్నారం ఇన్స్పెక్టర్ రమణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విఘ్నేశ్వర మండలి ఆధ్వర్యంలో అన్నసంతార్పణ

వెయ్యిమందికి బోజనాలు

ప్రత్యేక పూజలు చేసిన జిల్లా ఎస్పీ ,తహసీల్దార్

హత్నూర (మనం న్యూస్) సెప్టెంబర్ 19:మండలంలోని దౌల్తాబాద్ వినాయక్ చౌక్ వద్ద విఘ్నేశ్వర మండలి సభ్యులు శనివారం నాడు సుమారు వెయ్యిమందికి అన్న సంతార్పణ చేశారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా గత పదిహేను సంవత్సరాలుగా మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టిస్తూ, యేడాదికో రకంగా ఆకర్షణీయమైన విగ్రహాలను ప్రతిష్టించి ఇక్కడి భక్తుల మన్ననలు పొందటం ఈ మండలి సభ్యుల ప్రత్యేకత. ఈ సారి హైదరాబాద్ నుంచి తీసుకొచ్చిన ఈ మట్టి విగ్రహం,'ఆంజనేయస్వామి ఒడిలో కూర్చున్న గణపతి మహారాజు' డిజైన్ స్థానిక భక్తులను ఆకట్టుకుంటుంది. నిత్యం గ్రామస్తులే కాకుండా మార్కెట్ కేంద్రం కావడంతో దౌల్తాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని దర్శించుకుంటున్నారు. వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా జరగాలని అధికారులకు సూచనలు ఇచ్చి కొన్ని చెరువులను సందర్శించేందుకు హత్నూర మండలంలో పర్యటించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తహసీల్దార్ ఫర్హీన్ షేక్ లు ఈ వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా జిన్నారం సి ఐ రమణారెడ్డి, ఎస్సై శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంగయ్యా, మాజీ ఎంపీపి వావిలాల నర్సింలు,మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు కొన్యాల సతీష్, విఘ్నేశ్వర మండలి నాయకులు రామదాసు, అడ్వకేట్ నరేందర్ గౌడ్,టి శ్రీనివాస్, కొన్యాల నర్సింలు, వార్డ్ మెంబర్ కొన్యాల శ్రీవివాస్, అనిల్ గౌడ్, వినోద్ గౌడ్వీర శ్రీను తదితరులున్నారు.

# తండ్రి మృతితో విషాదంలో జర్నలిస్ట్ శ్రీనివాస్ పరామర్శించిన మాజీ మంత్రి హరీశ్ రావు

– మృతదేహానికి పూలమాల వేసి నివాళులు.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి





మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ సెప్టెంబర్ 19: నవతెలంగాణ సిద్దిపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్ తండ్రి మృతి చెందడంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీనివాస్ తండ్రి మృతదేహాన్ని సందర్శించిన హరీశ్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం జర్నలిస్ట్ శ్రీనివాస్ను పరామర్శించి, తండ్రి మృతితో కలిగిన బాధను పంచుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో శ్రీనివాస్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని హరీశ్ రావు ఆకాంక్షించారు. జర్నలిస్ట్ శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు, స్థానికులు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

# నాగారం గ్రామంలో సురక్షా నేత్రలో భాగంగా 12 సీసీ కెమెరాల ప్రారంభం





హుస్నాబాద్ రిపోర్టర్: సెప్టెంబర్ 19 మనం న్యూస్: సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఐపీస్ చొరవతో ప్రారంభించిన సిద్దిపేట్ సురక్షా నేత్ర కార్యక్రమంలో భాగంగా 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఏసీపీ సదానందం మరియు సీఐ శ్రీధర్ హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణ, నేరస్తుల కదలికలపై నిఘా మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు.

గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను పర్యవేక్షించడంతో పాటు, నేరాలు జరిగిన సందర్భంలో దర్యాప్తుకు అవసరమైన ఆధారాలను సేకరించడంలో కూడా ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన సర్పంచ్ ఇజ్జగిరి సంపత్ , ఉప సర్పంచ్ కొలిపాక తిరుపతి , వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత సిబ్బందిని అధికారులు అభినందించారు.

# కేజీబీవీలో అపరిశుభ్రతపై జడ్జి ఆగ్రహం







## 40 మంది విద్యార్థులకు ఒకే గది.. అక్కడే వసతి, తరగతులు

మనం న్యూస్ రేగోడు, సెప్టెంబర్ 19: రేగోడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అల్లాదుర్గ్ జడ్జి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థుల వసతి గదులు, పరిసరాలను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న అపరిశుభ్రతపై జడ్జి అసంతృప్తి వ్యక్తం చేసారు. పలు ప్రాంతాల్లో వరండా, కిచెన్, టాయిలెట్ వద్ద అపరిశుభ్ర వాతావరణం కనిపించడంతో విద్యార్థులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సుమారు 40 మంది విద్యార్థులకు ఒకే గదిలో వసతి కల్పించడంతో పాటు, అదే గదిలో తరగతులు నిర్వహిస్తుండటంపై జడ్జి ప్రశ్నించారు. విద్యార్థుల చదువు, వసతికి ప్రత్యేక గదులు ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. పాఠశాలలోని సౌకర్యాలు, పరిశుభ్రతపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్న జడ్జి.. విద్యార్థులకు స్వచ్ఛమైన, సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల వసతి, తరగతి గదులు, పరిశుభ్రత వంటి ప్రాథమిక సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. తనిఖీలో తాసిల్దార్ దత్తారెడ్డి, ఎస్త్సై పోచయ్య, తదితరులు ఉన్నారు.



# వైష్ణవి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

నంగునూరు సెప్టెంబర్ 19 మనం న్యూస్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శ్రీ సిద్ధి వినాయక నవరాత్రులు భాగంగా శనివారం రోజున వైష్ణవి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనేక భక్తులు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలోసోప్పరి రాజు కిరణ్ సాదుల పవన్ కుమార్ వెంకటేష్ నాగరాజు రాకేష్ ఆంజనేయులు సాయి భాను రాజు వైష్ణవి యూత్ సభ్యులు పాల్గొన్నారు

## నిరుద్యోగులకు శుభవార్త – ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

మనూర్, సెప్టెంబర్ 19(మనం న్యూస్): నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని నిరుపేద నిరుద్యోగ యువతకు జిల్లా పరిపాలన విభాగం శుభవార్త చెప్పింది. ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సబ్ కలెక్టర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ ఉచిత శిక్షణ కోసం మొత్తం 125 సీట్లు కేటాయించారు. డిగ్రీ పూర్తి చేసిన నిరుపేద నిరుద్యోగులు ఈ శిక్షణకు అర్హులు.

### దరఖాస్తు వివరాలు

దరఖాస్తులను ఈ నెల 21.09.2026 నుండి 26.09.2026 వరకు నారాయణఖేడ్ శాఖా గ్రంథాలయంలో స్వీకరిస్తారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు జూనియర్ సహాయకులు ఎస్. శ్రీకాంత్ (సెల్: 9618472113) ను సంప్రదించాలని సూచించారు.

శిక్షణ తరగతులు ఈ నెల 28.09.2026 నుండి ప్రారంభమవుతాయి. రెండు నెలల పాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు జరుగుతాయి.

అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని, ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అధికారులు తెలిపారు.

### దరఖాస్తుకు జత చేయాల్సిన పత్రాలు

1. ఎస్ఎస్సి మెమో
2. ఇంటర్ మెమో
3. డిగ్రీ మెమో
4. కుల ధృవీకరణ పత్రం
5. ఆదాయ ధ్రువ పత్రం



# పలు వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే కేఎంఆర్

జహీరాబాద్ సెప్టెంబరు 19 మనం న్యూస్: వినాయక చవితి నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు కూడా చేశారు.

కౌన్సిలర్లు మహిపాల్ యాదవ్, సుజిత విశ్వేశ్వర్, యాకూబ్ అబ్దుల్లా నాయకులు వెంకట్ సాగర్, విశ్వనాథ్, ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శాంతినగర్, ఎన్ జిఓస్ కాలనీ తదితర ప్రాంతాల్లోని వినాయక మండపాలను సందర్శించి, విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఎమ్మెల్యే కేఎంఆర్ ఆకాంక్షించారు. విఘ్నేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రజల కష్టాలు, విఘ్నాలు తొలగి ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. వినా యక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభోవపేతంగా, సామాజిక ఐక్యత, సోదరభావం, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.



# శ్రీ పూరి జగన్నాథుడి సన్నిధిలో ఎమ్మెల్యే జిఎంఆర్

**– జన్మదినం సందర్భంగా పూరి జగన్నాథుడిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు**

**– నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థన**

పటాన్ చెరు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) : తన జన్మదినాన్ని పురస్కరించుకొని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శనివారం ఒడిశా రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరి శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ జగన్నాథ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ పురోహితులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ



జగన్నాథ స్వామివారి కృపాకటాక్షాలతో పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు.

ప్రజల ప్రేమాభిమానాలు, ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. జన్మదిన వేళ పూరి జగన్నాథుడి దర్శనం చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.





# బొల్లారం డివిజన్ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతంలో రోడ్ల పై అక్రమ నిర్మాణాలు కూల్చివేత

ఐడిఎ బొల్లారం., సెప్టెంబర్ 19; మనం న్యూస్; బొల్లారం పారిశ్రామిక వాడలోని రోడ్ల పై నిర్మించిన షాపులను, షెడ్లను టౌన్ ప్లానింగ్ సిబ్బందితో రోడ్డు కు ఇరువైపులా నిర్మించుకున్న షెడ్లను తొలగించారు.శనివారం పారిశ్రామికవాడలోని రోడ్ల పై షాపులను అక్రమంగా నిర్మించిన అక్రమ షాపుల పై గుర్తించి జెసిబి సహాయంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చివేతలు చేశారు. రోడ్లను ఆక్రమించి వ్యాపారులు చేయడంతో వాహనదారులు, సాధారణ ప్రజలు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లపై ఏవైనా షాపులు ఏర్పాటు చేసుకున్న వారు పై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.